దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి: 3 | సంచిక : 237 | గురువారం 03. 9. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00

## వై. ఎస్. రాజశేఖర రెడ్డికి సీఎం నివాళి



అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో తనదైన ముద్ర వేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నేత డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డిని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. సాగు నీటి ప్రాజెక్టులు, ఔటర్ రింగు రోడ్డు వంటి అభివృద్ధి పనులు, రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలతో పాలనపై చెరగని ముద్ర వేసిన నాయకుడని ఈ సందర్భంగా డాక్టర్ వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు. దివంగత నేత వైఎస్సార్కి నివాళులర్పించిన వారిలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గారు, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ గారు, డాక్టర్ మల్లు రవి గారు, సురేశ్ షెట్కార్ గారు, పోరిక బలరాం నాయక్ గారు ఉన్నారు.



## కేటీఆర్ హద్దు మీరి మాట్లాడితే ప్రజలు క్షమించరు

- తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ముఖ్యమైన అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం
- ప్రజల అవసరాలకు అనుగుణంగా తమ పాలన కొనసాగుతోంది
- “రైతే రాజుగా కాంగ్రెస్ పాలన కొనసాగుతోంది.
- వరి వేస్తే ఉరేనని ఆనాటి దొర అన్నారు. మా ప్రభుత్వం రాగానే ఆ పంటకు బోనస్ ఇస్తున్నాం.
- వరి సాగులో దేశంలోనే ప్రథమ స్థానం సాధించాం.
- గత ప్రభుత్వం నిరుద్యోగులను విస్మరించింది.
- గ్రూప్-1 ప్రశ్నపత్రాలను అమ్ముకున్నారు.
- మా ప్రభుత్వం రాగానే టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం.
- కోర్టు ద్వారా గ్రూప్-1 నియామకాలు ఆపాలని చూశారు.
- ఇటీవలే 10వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చాం.
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని నెరవేరుస్తున్నాం.
- గత ప్రభుత్వ బకాయిలు, అప్పులను చెల్లిస్తున్నాం.
- పేదలకు సంక్షేమ పథకాలు అందించాలనే తపనతో నిచేస్తున్నాం.

# డీఆర్‌డీఎల్‌కు ఉచితంగా భూమి కేటాయించాలి..

## కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కోరిన సీఎం రేవంత్ రెడ్డి

- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు రక్షణమంత్రిని ఆహ్వానం
- గ్లోబల్ సమ్మిట్ రక్షణ ఎక్స్‌పోలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి
- దేవరకద్ర డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు ఉచితంగా భూమి కేటాయించాలి
- ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి చర్చించిన సీఎం.
- ఇప్పటికే 750 ఎకరాలు భూసేకరణ చేపట్టినట్టు వివరణ
- మరో 750 ఎకరాలు సేకరించేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లండి
- పాల్గొన్న మంత్రి వివేక్, ఎంపీలు మల్లు రవి, బలరామ్ నాయక్, అనిల్ యాదవ్





## హామీలు నెరవేర్చేవరకు పోరాటం ఆపం

- పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, డీఏలను సాధించడమే లక్ష్యం
- తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల
- 6న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఉద్యోగుల సంకల్ప సభ
- అర్హత, అవకాశం ఉన్న ఏ ఒక ఉద్యోగి నష్టపోకుండా న్యాయం చేయాలి

## ఆదిలాబాద్, మామూనూరు (వరంగల్) విమానాశ్రయాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కె. రామ్మోహన్ నాయుడు కోరిన సీఎం
- డిసెంబర్ నాటికి ఖరారు చేసి పనులకు అదే నెలలో శంకుస్థాపన చేస్తాం
- తెలంగాణలో చాపర్ల ద్వారా హెలీ టూరిజం అభివృద్ధికి కృషి చేయాలి
- హెలీ టూరిజంతో తెలంగాణలో పర్యాటక రంగం మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుంది
- హుస్సేన్ సాగర్‌లో సీ-ప్లేన్ ల్యాండింగ్‌కు సంబంధించిన నివేదికను రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తాం
- మామునూరు (వరంగల్) విమానాశ్రయం టెండర్లను రెండు వారాల్లో పిలిస్తాం



## తెలంగాణ హక్కుల షయంలో ఎక్కడా రాజీపడలేదు

- ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- సీడబ్ల్యూసీలో పెండింగ్ లో ఉన్న అనుమతులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు
- తెలంగాణ సమస్యలను ప్రస్తావించామని.. తుమ్మిడిహెట్టి పై చర్చలు జరుపుతున్నాం
- 152 మీటర్ల ఎత్తులో కట్టాలని డిమాండ్ చేశాం
- ఆమేరకే కట్టేందుకు అనుమతి వస్తుందనే విశ్వాసం ఉంది

## ‘నాపై కాదు.. ముందు సీఎంపై చర్యలు తీసుకోండి’

- నాపై ఎవరు ఆరోపణలు చేయించారో తెలుసు
- తన కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దు
- ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను కలిసి తన వివరణ ఇచ్చినట్లు మంత్రి సురేఖ
- నా వ్యవహారంపై పార్టీలో చర్చించి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో తెలియద్దు
- ‘కాంగ్రెస్ అధిష్ఠానానికి నేను చెప్పుకోవాల్సిందంతా చెప్పాను
- నా బిడ్డ స్వతంత్రంగా ఉంది. పెళ్లి చేసుకుని ఆ ఇంటి కోడలిగా మాట్లాడింది
- ఆమె జీవితం ఆమె ఇష్టం. నాతో పాటు నా భర్త రాజకీయ జీవితం మా ఇష్టం.
- నేను మంత్రిగా మంచి పనితీరు కనబరుస్తున్నాను.



## సీఎం రేవంత్ రెడ్డి గారు...ఆడబిడ్డల మానప్రాణాల రక్షణగా, తెగింపు నిర్ణయం తీసుకోవాలి

- హైడ్రా నిర్ణయం ద్వారా ప్రకృతిని కాపాడే మీ ధైర్యానికి తోడుగా గంజాయి అమ్మే వాడి, కొనే వాడి ఇండ్లు కూల్చే నిర్ణయం తీసుకోవాలి..
- డ్రగ్స్, గంజాయి కి తోడుగా లవ్ జిహాదీ తోడు అయ్యి, దేశం లో యువత చెడిపోయింది అనడానికి, ప్రిన్సి పాల్ రూప, ఊకె శిరీష దారుణాలు పరాకాష్ట గా నిలిచాయి
- 9 తెగల ఆదివాసి సమన్వయకర్త చుంచు రామకృష్ణ..






**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ సెప్టెంబర్ 2:** ప్రకృతి పర్యావరణ రక్షణలో భాగంగా హైడ్రాతో సంచలనాత్మక నిర్ణయానికి అడుగులు వేశారు.. అదేవిధంగా రాష్ట్రంలో ఆడబిడ్డల మానప్రాణాలకు రక్షణగా మరొక తెగింపు నిర్ణయం తీసుకోవాలన్నారు. గంజాయి, డ్రగ్స్ అమ్మిన, కొన్నా, వారి ఇండ్లను, కూల్చివేసే కఠిన నిర్ణయం తీసుకుంటే తప్ప రాష్ట్రంలో ఈ దారుణాలు, ఆక్రందనలు ఆగవని ఆవేదన వ్యక్తం చేశారు.. నర్సు శిరీష అత్యాచార ఘటన నేపథ్యాన్ని గురించి మాట్లాడుతూ... 80 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఆడపిల్లలు స్వేచ్ఛగా తిరిగే ప్రశాంతంగా పడుకునే పరిస్థితులు రోజురోజుకు దిగజారి పోవడానికి ప్రధాన కారణం గంజాయి, డ్రగ్స్ మహమ్మారి అన్నారు. నాగరిక సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా ఆదివాసి బిడ్డ శిరీష కు జరిగిన దారుణ ఘటన, ప్రిన్సిపల్ రూపా రెడ్డి హత్య ఉదంతం, ఉన్నదని అన్నారు, ఈ రెండు సంఘటనలు దేశంలో యువత నిర్వీర్యంమే కాదు, దేశం భవిష్యతు నాశనం ,మానవ వనరుల పతనానికి, పరాకాష్ట అన్నారు , గంజాయి డ్రగ్స్ కు ఇంకొక దుర్మార్గం లవ్ జిహాదీ తోడైందని నిప్పులు చెరిగారు తప్ప తాగి యువత అతివేగంగా బైక్ ప్రమాదాల్లో మరణిస్తూ తల్లిదండ్రులకు శోకాన్ని మిగిలిస్తుంటే... ఇంకోపక్క ఉచిత డేటా ద్వారా అసాంఘిక కార్యక్రమాలు ఎలా చేయవచ్చు, అడ్డు వస్తే విచక్షణ కోల్పోయి ఎలా తోటి మనిషి ప్రాణాలు తీస్తున్నారో చూసైనా.. ప్రిన్సిపాల్ రూప, నర్స్ ఊకే శిరీష హత్యల పరంపర ను నిలువరించాలంటే.. సీఎం రేవంత్ రెడ్డి ఒక దృఢమైన నిర్ణయానికి రావాలని అన్నారు పెళ్లి కాని యువత మద్యం అమ్మ రాదని, గ్రామాల్లో గూడాల్లో బెల్ట్ షాపులు లేకుండా, అట్టివారిపై నాన్ బెయిల్ కేసులు నమోద చేయాలని డిమాండ్ చేశారు అలాంటి మీ ఉత్తర్వుల కోసం సమాజం ఎదురుచూస్తోందని అన్నారు.. ఆదివాసి ఆడబిడ్డ ఊకె శిరీష ఆత్మకు శాంతి చేకూరాలంటే ఆదివాసీ సమాజానికి మనశ్శాంతి కలగాలంటే ఉన్మాదిని ఎన్కౌంటర్ చేయడమే మీ ముందున్న సీరియస్ కర్తవ్యం అన్నారు గత రెండు రోజులుగా ఆదివాసి గ్రామాల్లో మృతురాలు శిరీష ఆత్మకు శాంతి చేకూరే విధంగా క్రొవ్వు ఒత్తుల ర్యాలీలు జరుగుతున్నాయని, ఆమె దశదినకర్మ వరకు క్రొవ్వు వొత్తుల ర్యాలీలు జరగాలని ఆదివాసి తెగల ఐక్య కార్య చరణ కమిటీ వేదికగా పిలుపు నిచ్చారు

## సెప్టెంబర్ 17 అధికారిక వేడుకపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎందుకు వెనకడుగు?



- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు
- పరకాలలోని అమరధామంలో నిజాం రజాకార్ల చేతుల్లో అమరులైన వారికి నివాళి
- నిజాం వ్యతిరేక పోరాటంలో ‘వందేమాతరం’ నినాదంతో అనేక మంది ప్రాణత్యాగాలు
- సెప్టెంబర్ 17న ప్రతి గ్రామంలో విద్యార్థులు, యువత, ప్రజలు ‘వందేమాతరం’ గేయాన్ని పూర్తిగా ఆలపించాలి
- మజ్లిస్‌కు భయపడుతున్నారా? లేక ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం తెలంగాణ చరిత్రను విస్మరిస్తున్నారా?
- కర్ణాటక, మహారాష్ట్రలో సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తున్నారు
- తెలంగాణలో మాత్రం ఎందుకు నిర్వహించడం లేదు
- కేంద్ర ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వెనుకడుగు వేస్తోంది

## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో ఎటు చూసినా విధ్వంసం

- కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది
- భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల
- పేదల భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమీషన్లు తీసుకుంటున్నారు..
- అభివృద్ధి పనులు చేయకున్నా.. రాష్ట్ర ప్రభుత్వం 4.50లక్షల కోట్ల అప్పులు చేసింది.
- కాంగ్రెస్ అసమర్థత ప్రొ మ్యాక్స్, అవినీతి అల్ట్రామ్యాక్స్, అరాచకం ఐమ్యాక్స్.
- కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారుచేసింది.
- రూ.50వేల కోట్లు రుణమాఫీ చేస్తామని.. రూ.20వేల కోట్లు చేశారు.
- తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా కేసీఆర్ మారిస్తే.. కాంగ్రెస్ నాశనం చేసింది.
- కాంగ్రెస్ పాలనలో ఢిల్లీకి మూటలు.. పదవుల కోసం కీచులాటలు తప్ప ఏం లేదు.
- రైతుబంధు బంద్ అయ్యింది.. రాహుల్ బంధు మొదలైంది.
- గోదావరి, కృష్ణా జలాల వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరిగితే మిమ్మల్ని వదిలిపెట్టం.
- కాళేశ్వరం మీద కక్షకట్టి.. రైతులను శిక్షిస్తున్నారు.
- మిస్ వరల్డ్ పోటీలు, మెస్సీ కోసం నిధులు భారీగా ఖర్చు చేస్తారు.
- కానీ, రైతులకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రం డబ్బులు ఖర్చు పెట్టరు.
- కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు.



**తొలి సమయం హైదరాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. “కాంగ్రెస్ పాలనలో ఎటు చూసినా విధ్వంసం, వికృతం. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన కాదు.. ఇది పీడన. జలద్రోహం చేస్తున్న జలగల పాలన. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో. పేదల భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమీషన్లు తీసుకుంటున్నారు. అభివృద్ధి పనులు చేయకున్నా.. రాష్ట్ర ప్రభుత్వం 4.50లక్షల కోట్ల అప్పులు చేసింది. కాంగ్రెస్ అసమర్థత ప్రొ మ్యాక్స్, అవినీతి అల్ట్రామ్యాక్స్, అరాచకం ఐమ్యాక్స్. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారుచేసింది. రూ. 50వేల కోట్లు రుణమాఫీ చేస్తామని.. రూ. 20వేల కోట్లు చేశారు. రుణమాఫీ చేస్తామని.. సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టారు. మాఫీ చేయకుండానే.. 70శాతం మంది రైతు లకు కుచ్చుటోపీ పెట్టారు. తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా కేసీఆర్ మారిస్తే.. కాంగ్రెస్ నాశనం చేసింది. రాష్ట్రంలో దరిద్రం దండయాత్ర మొదలుపెట్టి వెయ్యి రోజులు అయింది. రాష్ట్ర సంపదను కొల్లగొట్టే విషయంలో సీఎం, మంత్రులు కొట్టుకుంటున్నారు.

## 2046 నాటికి 20 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా భారత్

**తొలి సమయం హైదరాబాద్**

భారత జీడీపీ ప్రస్తుత ఆర్థిక వృద్ధి వేగాన్ని ఇదే స్థాయిలో కొనసాగిస్తే, 2046 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ పరిమాణం 20 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు (సీఈఏ) వి అనంత నాగేశ్వరన్ స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్షించిన ‘వికసిత భారత్’ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎలాంటి అసాధ్యమైన అంచనాలు అవసరం లేదని, రాబోయే దశాబ్దంలో వాస్తవ జీడీపీ వృద్ధి సగటున 7 శాతంగా నమోదైతే డాలర్ పరంగా 10 శాతం వార్షిక వృద్ధి సులువుగా సాధ్యమవుతుందని ఆయన వివరించారు. 2000 నుండి 2024 మధ్య కాలంలో భారత్ డాలర్ పరంగా సగటున 8.8 శాతం వృద్ధిని నమోదు చేసిందని గుర్తుచేస్తూ, భారత ప్రగతిపై వచ్చిన ప్రతికూల కథనాలను ఆయన తోసిపుచ్చారు. 2046 నాటికి జీడీపీ 20 ట్రిలియన్ డాలర్లకు చేరినప్పటికీ, నీతి ఆయోగ్ నిర్దేశించిన 30 ట్రిలియన్ డాలర్ల ‘పూర్తి అభివృద్ధి చెందిన దేశం’ హోదా సాధించాలంటే తలసరి ఆదాయాన్ని ప్రస్తుతం ఉన్న 2,813 డాలర్ నుండి 18,000 డాలర్లకు పెంచాల్సి ఉంటుంది. జూన్ త్రైమాసికంలో నమోదు చేసిన 7.8 శాతం బలమైన జీడీపీ వృద్ధి భారత్ భవిష్యత్తుపై నమ్మకాన్ని పెంచుతోంది. నికర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ), యువతకు ఉద్యోగ కల్పన, పొదుపు రేట్లను పెంచడం వంటి అంశాలు ప్రధాన సవాళ్లుగా ఉన్నప్పటికీ, వీటిని అధిగమించే సామర్థ్యం భారత్‌కు నాగేశ్వరన్ పేర్కొన్నారు.

## వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలి.

**మోతిలాల్.**







**తొలి సమయం, కొమరారం; సెప్టెంబర్, 02:**
వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని, లో-వోల్టేజీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎ .ఐ .కె. ఎం .ఎస్, సి. పి. ఐ (ఎమ్. ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కొమరారం విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఎ.ఐ .కె ఎం. ఎస్. మండల నాయకుడు బానోత్ సంతు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పి .వై .ఎల్ .రాష్ట్ర నాయకుడు మోతిలాల్ మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురవక రైతులు బోరుబావులపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు. రోజుకు 11 గంటల విద్యుత్ సరఫరాతో పంటలకు సరిపడా నీరందక మొక్కజొన్న, వరి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన 24 గంటల ఉచిత విద్యుత్‌ను వెంటనే అమలు చేయాలని, లో-వోల్టేజీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎ.ఐ. కె .ఎం. ఎస్ .నాయకులు శ్రీను, కుంజా నర్సయ్య, భూక్యా లచ్చా, భూక్యా రమేష్, బానోత్ రమేష్, భూక్యా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగాల కోసం ఉచిత కోచింగ్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిరుద్యోగ యువతకు పోలీస్ శాఖ శుభవార్త.**

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 02:**



ఇల్లందు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో సివిల్, ఏఆర్, టీజీఎస్పీతో పాటు ఎస్పీఎఫ్ తదితర విభాగాల్లో సుమారు 7,435 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ నిరుద్యోగ యువతకు ఉచిత కోచింగ్ అందించేందుకు చర్యలు చేపట్టింది. పోలీసు ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత సెమీ రెసిడెన్షియల్ కోచింగ్ అందించనున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తెలిపారు. ముఖ్యంగా పేద, గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాలకు చెందిన యువత పోలీస్ ఉద్యోగాల సాధనలో వెన్నుదన్నుగా నిలిచేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో రాత పరీక్షకు ప్రత్యేక శిక్షణ, పోలీస్ అధికారుల పర్యవేక్షణలో ఉచిత ఫిజికల్ ట్రైనింగ్ అందించనున్నట్లు ఎస్పీ తెలిపారు. శిక్షణ పొందే అభ్యర్థులకు మధ్యాహ్న భోజనం కూడా అందించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళా అభ్యర్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉన్నందున అర్హులైన, ప్రతిభావంతులను ఎంపిక చేసేందుకు కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, భద్రాచలం పట్టణాల్లో ప్రత్యేక స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

**సెప్టెంబర్ 0 3/09 2026వరకు దరఖాస్తులు.**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ గౌడ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 03/09/ 2026 దరఖాస్తులకు చివరి తేదీ అని తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఇల్లందు పోలీస్ స్టేషన్‌కు వచ్చి దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.
దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, ఇంటర్మీడియట్, డిగ్రీ సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు సమర్పించాలని తెలిపారు. పోలీసు ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకున్న నిరుద్యోగ యువత ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఐ కోరారు సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 6303105252.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో కొణిదల పవన్ కళ్యాణ్ ఏపీ ఉప ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు

**పెద్ద వంగర మండల జనసేన పార్టీ అధ్యక్షుడు దేశెట్టి వెంకటేష్**



**తొలి సమయం పెద్ద వంగర సెప్టెంబర్ 2**
పాలకుర్తి నియోజకవర్గం పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామంలో ఈరోజు జడ్పీహెచ్ఎస్ స్కూల్లో పండ్ల పంపిణీ మరియు మొక్కలు నాటడం కేక్ కటింగ్ చేయడం శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రజినీకాంత్ మరియు పెద్ద వంగర మండల మండల జనసేన పార్టీ అధ్యక్షుడు దేశెట్టి వెంకటేష్ మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది పవన్ కళ్యాణ్ కి ఆ దేవుడు యొక్క ఆయురారోగ్యాలు మంచి ఉండాలని కోరుకోవడం జరిగింది. మరియు రామాలయంలో పవన్ కళ్యాణ్ పేరు మీద అర్చన చేపించడం జరిగింది,, జై జనసేన జై తెలంగాణ

## ఇల్లందులో ఘనంగా శ్రావణ బోనాల వేడుకలు.



**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 02:**
ఇల్లందు, పట్టణంలోని 19వ వార్డు కొత్త బస్టాండ్ ఏరియా దాసరిగడ్డలో శ్రావణ బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శివాజీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు, భక్తులకు శ్రావణ బోనాల శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక మహిళలు, యువత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో దాసరిగడ్డలో పండుగ వాతావరణం నెలకొంది.

# కామేపల్లి మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటన.

**తొలి సమయం, కామేపల్లి; సెప్టెంబర్, 02:**
కామేపల్లి మండలంలో ఇల్లందు ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్ కోరం కనకయ్య బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కొమ్మినేపల్లి--పండితాపురం, ముచ్చర్ల క్రాస్‌రోడ్‌ల వద్ద దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పండితాపురం గ్రామంలో రూ.2.50 కోట్ల వ్యయంతో స్వయం సహాయక సంఘాల వి.వో . ఎ.ల కోసం నిర్మించనున్న నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కామేపల్లి రైతువేదికలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు, నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు. కామేపల్లి మండలంలో ఇప్పటివరకు రూ.15 కోట్లకు పైగా కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు. పేదలకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం, రేషన్ కార్డులు,



ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాలకు రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను గమనించి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుజ్జరపూడి రాంబాబు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పుచ్చకాయల వీరభద్రం, షేక్ ఫతే మహ్మద్, అరెం రవి, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# రెవెన్యూ అధికారులను సన్మానించిన గంటా సంజీవరెడ్డి

- **నారాయణపురం రైతులకు పట్టాలు అధికారుల కృషి అమోఘం**
- **780 కుటుంబాల్లో వెలుగులు నింపారని కితాబు**

**తొలి సమయం:కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 2:**
కేసముద్రం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన 1,378 ఎకరాల భూమికి సంబంధించి 780 మంది రైతులకు పట్టాదార్ పాసుపుస్తకాలు అందేలా నిరంతరం కృషి చేసి,రైతుల సమస్య పరిష్కారానికి విశేషంగ కృషి చేశారని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో శ్రీ వివేక్,డీటీ శ్రీ ఎర్రయ్య , మరియు అధికారులను రైతులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించిన, కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతుల పట్టాదార్ పాసుపుస్తకాలు సంబంధించిన సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చూపిన ప్రత్యేక చొరవ, అంకితభావం, నిరంతర కృషి అభినందనీయం అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న 780 మంది రైతులకు పట్టాదార్ పాసుపుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవడం ద్వారా రైతులకు భరోసా కల్పించారు అని అన్నారు.రైతుల సంక్షేమం కోసం ఇదే విధంగా మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అల్లం నాగేశ్వరరావు, జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,వేముల శ్రీనివాస్ రెడ్డి,గూగులోత్ నరేష్,గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.





# ఊకే శిరీష హంతకుడిని కఠినంగా శిక్షించాలి : డాక్టర్ గడల శ్రీనివాస్‌రావు

**ఊకే శిరీష కుటుంబానికి రూ.30 వేల ఆర్థిక సాయం**

**తొలిసమయం, కొత్తగూడెం, సెప్టెంబర్ 2 :**
ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన గిరిజన యువతి, నర్స్ ఊకే శిరీషను అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తెలంగాణ అధికార ప్రతినిధి, ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. శిరీష కుటుంబాన్ని బుధవారం పరామర్శించి ఘటన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సింగ్ విద్యను పూర్తి చేసి హైదరాబాద్‌లోని





ప్రైవేట్ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న శిరీష దారుణ హత్యకు గురికావడం తీవ్ర దిగ్భ్రాంతికరమన్నారు. మహిళలు, ముఖ్యంగా గిరిజన మహిళలకు భద్రత లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిపై వేగంగా దర్యాప్తు పూర్తి చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిలో భయం కలిగేలా కఠిన చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. శిరీష కుటుంబానికి ప్రభుత్వం తక్షణ న్యాయం చేయడంతో పాటు ఆర్థిక, భద్రతా సహాయం అందించాలని కోరారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చిన గడల శ్రీనివాస్‌రావు, తనవంతు సాయంగా రూ.30 వేల ఆర్థిక సహాయం అందించారు.




# నవంబర్ 27న మైసా విడుదల

## రిలీజ్ డేట్ ప్రకటించిన మేకర్స్

కథానాయిక రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' రవీంద్ర పుల్లె తెరకెక్కిస్తున్నారు. తాజాగా చిత్రబృందం ఈ సినిమా విడుదల తేదీని ఖరారు చేసింది. ఈ చిత్రాన్ని నవంబరు 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ రిలీజ్ డేట్ ప్రకటన సందర్భంగా మేకర్స్ పంచుకున్న క్యాప్షన్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సహజంగానే ఆమె దృఢమైనది.. ఎంచుకున్న మార్గంలో భయం లేనిది.. చెక్కుచెదరని ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. మునుపెన్నడూ చూడని విధంగా 'మైసా' ప్రపంచంలో రష్మికను చూసేందుకు సిద్ధంగా ఉండండి అంటూ చిత్ర బృందం సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసింది. మునుపెన్నడూ లేని విధంగా రష్మిక ఈ సినిమాలో పూర్తిస్థాయి యాక్షన్ పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'రణబాలి. రష్మిక కథానాయిక. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది. దసరా కానుకగా అక్టోబరు 16న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ఇటీవలే చిత్ర బృందం స్పష్టం చేసింది.

# మూడు సినిమాలతో మమిత భైజు హ్యాట్రిక్



'ప్రేమలు'తో ఒక్కసారిగా యూత్ క్రష్‌గా మారిన మమితా భైజు .. ఇప్పుడు ఇండస్ట్రీలో క్రేజీ హీరోయిన్‌గా మారింది. తన క్యూట్‌నెస్‌తో కట్టిపడేసే ఈ మలయాళ ముద్దుగుమ్మ.. తాజాగా భారతీయ సినీ చరిత్రలోనే ఎవరూ సాధించని ఒక అరుదైన మైలురాయి చేరుకుంది. కేవలం 29 రోజుల వ్యవధిలో ఈ అమ్మడు నటించిన మూడు సినిమాలు వరుసగా రూ.200 కోట్లకుపైగా వసూలు చేసి.. హ్యాట్రిక్ కొట్టిన తొలి భారతీయ నటిగా చరిత్ర సృష్టించింది. ఎన్నో వాయిదాల తర్వాత జులై 23న వచ్చిన 'జననాయగన్' విజయాన్ని అందుకుంది. విజయ్ నటించిన చివరి చిత్రం కావడంతో భారీ అంచనాలు ఉండడంతో బాక్సాఫీస్ వద్ద ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇందులో మమిత.. విజ్జి పాత్రలో ఆకట్టుకుంది. సూర్య కథానాయకుడిగా విశ్వనాథ్ అండ్ సన్స్..: భారీ చిత్రం విడుదలైన కొద్దిరోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.240 కోట్ల గ్రాస్‌తో ఘన విజయం సాధించింది. ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాలో మమిత నటన ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అల్లరి చేసే పిల్లగా ఆకట్టుకున్న ఆమె.. అమ్మగానూ హృదయానికి హత్తుకునే నటనతో మెప్పించింది. బెత్లెహోమ్ కుటుంబ యూనిట్..: నివిన్ పౌలీతో కలిసి మమిత నటించిన ఈ మలయాళ చిత్రం ఆగస్టు 21న విడుదలై సంచలనం విజయం అందుకుంది. ఇప్పటికే రూ.200 కోట్ల మార్క్ దాటి రూ.250 కోట్ల దిశగా దూసుకుపోతోంది. దీన్నే తెలుగులో సెప్టెంబరు 4న విడుదల చేయనున్నారు.




# కరీనా కపూర్ క్రైమ్ థ్రిల్లర్ 'దయారా'

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఖాన్ మరియు టాలెంటెడ్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా క్రైమ్ థ్రిల్లర్ 'దయారా'. ప్రముఖ దర్శకురాలు మేఘనా గుల్జార్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రంలో కరీనా కపూర్ ఖాన్ డీసీపీ అజూని కోహ్లీగా, పృథ్వీరాజ్ సుకుమారన్ డీసీపీ రామన్ కుమార్‌గా ప్రత్యర్థి పోలీసు అధికారులుగా కనిపించనున్నారు. చట్టం వర్సెస్ న్యాయం, నకిలీ ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ అయిన రామన్ కుమార్‌పై మరో పోలీసు అధికారి అజూని కోహ్లీ దర్యాప్తు చేసే తీవ్రమైన సన్నివేశాలతో ట్రైలర్ ఎంతో ఆసక్తికరంగా సాగింది. జంగ్లీ పిక్చర్స్, పెన్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాను మేఘనా గుల్జార్ యదార్థ ఘటనల ఆధారిత సీరియస్ డ్రామాగా మలిచారు. సస్పెన్స్ మరియు హై-వోల్టేజ్ డ్రామాతో కూడిన ఈ క్రైమ్ థ్రిల్లర్ ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 18న విడుదల కానుండగా, ప్రస్తుతం ఈ ట్రైలర్ సినీ వర్గాల్లో భారీ అంచనాలను పెంచేసింది.




# టాక్సిక్‌కు హాఫ్ స్టార్ రేటింగ్

### లెటర్ బాక్స్‌లో మహేశ్ బాబు తనయుడు గౌతమ్

### టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు కుమారుడు గౌతమ్ ప్రముఖ సోషల్ మీడియా రేటింగ్ యాప్

లెటర్‌బాక్స్ ద్వారా ఇచ్చిన సినిమా రేటింగ్‌లు ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. యశ్ హీరోగా నటించిన 'టాక్సిక్' సినిమాకు గౌతమ్ కేవలం హాఫ్ స్టార్ (0.5) ఇవ్వడం, అలాగే తన తండ్రి మహేష్ బాబు సినిమాలకే కాకుండా ఇతర స్టార్ హీరోల చిత్రాలకు ఇచ్చిన రేటింగ్‌లు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. గౌతమ్ లెటర్‌బాక్స్ ప్రొఫైల్ ప్రకారం.. అతను ఇప్పటివరకు వివిధ భాషలు మరియు జోనర్లకు చెందిన 400లకు పైగా సినిమాలను వీక్షించినట్లు తెలుస్తోంది. అయితే ఇతరులతో సంబంధం లేకుండా, సినిమాల కంటెంట్‌ను బట్టి స్వతంత్రంగా రేటింగ్‌లు ఇవ్వడం ఈ డిబేట్‌కు ప్రధాన కారణమైంది. తన తండ్రి మహేష్ బాబు నటించిన కల్ట్ క్లాసిక్స్ 'పోకిరి', '1: నేనొక్కడినే' సినిమాలకు గౌతమ్ 5 నక్షత్రాల రేటింగ్ ఇవ్వగా, 'బ్రహ్మోత్సవం' చిత్రానికి కేవలం 1 స్టార్ మాత్రమే ఇచ్చాడు. అలాగే 'నిజం', 'వంశీ' చిత్రాలకు 2 చొప్పున రేటింగ్ ఇచ్చాడు. కేవలం టాలీవుడ్ మాత్రమే కాకుండా పాన్-ఇండియా, హాలీవుడ్ సినిమాలపై కూడా గౌతమ్ తన అభిప్రాయాలను పంచుకున్నాడు. 'బాహుబలి 2' చిత్రానికి 5 స్టార్లు ఇవ్వగా, 'పెళ్లిచూపులు', 'సీతారామం' సినిమాలకు 4.5 రేటింగ్ ఇచ్చాడు. మరోవైపు, యశ్ 'టాక్సిక్' చిత్రంతో పాటు విజయ్ దేవరకొండ 'లైగర్' మూవీకి కూడా అర నక్షత్రం రేటింగ్ ఇవ్వడం విశేషం. ప్రభాస్ నటించిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి 2.5 రేటింగ్ ఇచ్చాడు. ఇక సినిమా కుటుంబానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ, బంధుప్రీతికి తావు ఇవ్వకుండా సినిమాలోని కంటెంట్ ఆధారంగా నిజాయితీగా రేటింగ్‌లు ఇస్తున్నాడని కొందరు నెటిజన్లు గౌతమ్‌ను ప్రశంసిస్తుంటే, మరికొందరు సెలబ్రిటీ కుటుంబాల నుంచి ఇలాంటి బహిరంగ రేటింగ్‌లు రావడం పట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. సెలబ్రిటీల పిల్లలు అయినంత మాత్రాన వారి వ్యక్తిగత అభిప్రాయాలు, సినిమా రుచి ఇతరులలాగే ఉండటంలో తప్పులేదని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

PUBLICATIONS AND PRINTERING BY VEMULA AYODHYA RAMULU, H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506101, TELTEL NO 12283, PHONE NUMBER 9000689544...